Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3 ] AMARAVATI, MONDAY, 14th FEBRUARY, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 14th March, 2022.

### L. A. Bill No. 3 of 2022

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) ACT, 1993.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the seventy-third Year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Act, 2022. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 9th November, 2021,

**2.** In the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993, (hereinafter referred to as principal Act), in section 2, after sub-section (2), the following shall be inserted, namely,- Insertion of new sub-section (2-A), Act 15 of 1993.

"(2-A) "Levy" means, Levy shall include Privilege Fee, and any other Levy by whatever name called, but shall not include Margin (Trade Margin, Special Margin or by whatever name called).".

Amendment of Section 4-A.

**3.** In the principal Act, in section 4-A,

(i) the existing section 4-A shall be renumbered as section 4-A(1), and the words "trade margin" shall be omitted.

(ii) after re-numbered as 4-A(1), the following sub section shall be added, namely,-

"(2) It shall be competent for the Government to prescribe the rates of trade margin or special margin which shall be collected by the Corporation during the course of its business of sale of liquor to retail consumers and other licensees. The amounts so collected shall be the income of the Corporation.".

Amendment of Section 4-B.

**4.** In the principal Act, in section 4-B, for the expression "4-A", the expression "4-A(1)" shall be substituted.

Repeal and savings. Ordinance No.3 of 2022.

(1) The Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Ordinance, 2022, is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh State Beverages Corporation Limited is a Government company registered under the provisions of the Companies Act, 2013 and bearing CIN U15400AP2015SGC097161 in the year 2015 which is now conferred the exclusive privilege of selling by whole sale and by Shop for the whole of Andhra Pradesh under sections 4(1) and 6(1) of the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 vide Act No. 23 of 2019;

By the Act No.31 of 2021, the Andhra Pradesh State Beverages Corporation Limited has been conferred upon the statutory status to implement welfare programmes to benefit the members of scheduled castes, scheduled tribes and backward classes, as a part of its main objects, as detailed in Chapter-II of the A.P. (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 and is mandated to utilize its income exclusively to promote the interests of the members of scheduled castes, scheduled tribes and backward classes in the State of Andhra Pradesh by implementation of various welfare schemes entrusted to the Corporation under this Act;

The Andhra Pradesh State Beverages Corporation Limited needs income of its own from its commercial operations to implement the welfare schemes mandated and the Government have specified Special Margin vide G.O.Ms.No.313 Revenue (Excise) Dept. dt. 09.11.2021 in exercise of the powers vested under Section 4-A of A.P. (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993, but the Special Margin is Government's income as per Section 4-B of the said Act and there is no specific provision at present in the A.P. (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 to enable the Corporation to generate income of its own to sustain the objects mandated; Further, the levies of the State Government and the Margins meant for Corporation are to be clearly defined so as to avoid ambiguity in respect of the incomes of the Government and those of the Corporation. Furthermore, the similar distinction needs to be brought about in the manner of remittances to the Government and retention of income by the Corporation;

To achieve the above object in view, it is decided to amend the A.P. (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 to bring out the proposed changes. Further, since, orders specifying the Special Margin have been issued vide G.O.Ms.No.313 Revenue (Excise) Dept, dt.09.11.2021, it is decided to amend the said Act retrospectively w.e.f. 9th November, 2021;

Accordingly, the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Ordinance, 2022 (A. P. Ordinance No.3 of 2022) was promulgated by the Governor on the 28th February, 2022.

The Bill seeks to replace the said Ordinance.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER (EXCISE)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER (EXCISE).

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 14వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 3వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2021 నవంబరు 9వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (2) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,- (2-ఏ) అను కొత్త ఉప-పరిచ్ఛేదమును చొప్పించుట. 1993లోని 15వ చట్టము.

"(2-ఏ) "వసూలు" అనగా వసూలులో ప్రత్యేక హక్కు ఫీజు మరియు ఏదేని ఇతర వసూలు, అది ఏ పేరుతో పిలువబడినప్పటికీ చేరియుండును, అయితే, మార్జిన్ (వ్యాపార మార్జిన్, ప్రత్యేక మార్జిన్ లేదా ఏ పేరుతో పిలువబడినప్పటికీ) చేరియుండదు.".

3. ప్రధాన చట్టములోని 4-ఏ పరిచ్ఛేదములో,- 4-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) 4-ఏ పరిచ్ఛేదపు సంఖ్యను తిరిగి 4-ఏ(1) పరిచ్ఛేదముగా వేయవలెను మరియు "వ్యాపార మార్జిన్" అను పదములను వదిలివేయవలెను.

(ii) 4-ఏ(1)గా తిరిగి సంఖ్య వేయబడిన తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,-

"(2) రిటైల్ వినియోగదారులు మరియు ఇతర లైసెన్సుదారులకు కార్పొరేషను మద్యము విక్రయ వ్యాపార క్రమములో అది వసూలు చేయవలసిన వ్యాపార మార్జిన్ లేదా ప్రత్యేక మార్జిన్ రేట్లను విహితపరచుటకు ప్రభుత్వము అర్హత కలిగియుండును. అట్లు వసూలు చేసిన మొత్తములు కార్పొరేషను ఆదాయముగా ఉండును.".

4. ప్రధాన చట్టములో, 4-బీ పరిచ్ఛేదములో "4-ఏ" అను పదబంధమునకు బదులుగా "4-ఏ(1)" అను పదబంధమును ఉంచవలెను. 4-బీ పరిచ్ఛేదమునకు సవరణ.

5. (1) ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2022, ఇందు మూలముగా రద్దు చేయబడినది. రద్దు మరియు వ్యావృత్తులు. 2022లోని 3వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) చట్టము, 1993లోని పరిచ్ఛేదములు 4(1) మరియు 6(1) క్రింద 2019లోని 23వ చట్టము ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ టోకు ద్వారా మరియు దుకాణము ద్వారా విక్రయించుటకు ప్రత్యేక హక్కును ప్రస్తుతము ప్రదత్తము చేయబడి, కంపెనీల చట్టము, 2013లోని నిబంధనల క్రింద రిజిస్టరు చేయబడి మరియు 2015వ సంవత్సరములో సిఐఎన్ యు15400ఏపి2015ఎస్‌జిసి097161ను కలిగియున్న ఒక ప్రభుత్వ కంపెనీగా ఉన్నది;

2021లోని 31వ చట్టము ద్వారా ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) చట్టము, 1993లోని అధ్యాయము IIలో వివరించినట్లు దాని ప్రధాన ఉద్దేశ్యములలో ఒక భాగముగా అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన సభ్యులకు ప్రయోజనమును కల్పించుటకుగాను సంక్షేమ కార్యక్రమములను అమలుచేయుటకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడ్‌కు చట్టబద్ధమైన స్థాయిని ప్రదత్తము చేయుట జరిగినందునను మరియు ఈ చట్టము క్రింద కార్పొరేషనుకు అప్పగించిన వివిధ సంక్షేమ పథకములను అమలుచేయుట ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన సభ్యుల హితములను ప్రోత్సహించుటకై దాని ఆదాయమును ప్రత్యేకించి వినియోగించుటకు ఆదేశించడమైనది;

ఆదేశించిన సంక్షేమ పథకములను అమలుచేయుటకై దాని వాణిజ్య కార్యకలాపముల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడ్ తన సొంత ఆదాయమును కలిగియుండవలసిన అవసరమున్నందుననూ మరియు ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) చట్టము, 1993లోని 4-ఏ పరిచ్ఛేదము క్రింద సంక్రమించిన అధికారములను పురస్కరించుకొని 9-11-2021వ తేదీగల రెవెన్యూ (ఆబ్కారీ) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 313 ద్వారా ప్రత్యేక మార్జిన్‌ను నిర్దిష్టపరచినందుననూ, అయితే సదరు చట్టములోని 4-బీ పరిచ్ఛేదము ప్రభుత్వ ఆదాయము ప్రత్యేక మార్జిన్ అయివున్నందుననూ మరియు ఆదేశించిన ఉద్దేశాలను సమర్థించడానికై తన సొంత ఆదాయమును కల్పించుకొనుటకు కార్పొరేషనుకు వీలు కల్పించడానికిగాను ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) చట్టము, 1993లో ఎట్టి నిర్దిష్ట నిబంధన ప్రస్తుతము లేనందుననూ, అంతేకాకుండా, ప్రభుత్వ మరియు కార్పొరేషన్ యొక్క ఆదాయముల విషయములో సందిగ్ధతను నివారించడానికిగాను కార్పొరేషను కొరకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వ వసూళ్ళు మరియు మార్జిన్‌లను స్పష్టముగా నిర్వచించవలసి ఉన్నందుననూ, అంతేకాకుండా ఇంకనూ ప్రభుత్వమునకు చెల్లింపులు చేయు రీతి మరియు కార్పొరేషను ఆదాయమును ఉంచుకొనే రీతిలో అదే విధమైన విశిష్టతను తీసుకురావలసిన అవసరమున్నది;

పైలక్ష్యాన్ని సాధించే దృష్ట్యా, ప్రతిపాదిత మార్పులను తీసుకురావడానికి గాను ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను సవరించవలెనని నిర్ణయించినందుననూ, ఇంకనూ 9-11-2021వ తేదీగల రెవెన్యూ (అబ్కారీ) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 313 ద్వారా ప్రత్యేక మార్జిన్‌ను నిర్దిష్టపరుస్తూ ఉత్తరువులను జారీచేసినందుననూ, 2021 నవంబరు 9 నుండి పూర్వ వర్తింపుతో సదరు చట్టమును సవరించవలెనని నిర్ణయించడమైనది;

తదనుసారంగా గవర్నరు, 2022 ఫిబ్రవరి 28న ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లో 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము )ను జారీచేశారు.

సదరు అధ్యాదేశము స్థానములో బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్దేశిస్తున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి (అబ్కారీ).

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి (ఆబ్కారీ).

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.